# పత్రికా ప్రకటన

**తేదీ: 31 అక్టోబర్ 2025**

## Guarantee Under Strain: MGNREGA Employment and eKYC Exclusions in AP

### ఆంధ్రప్రదేశ్‌లో MGNREGA ఉపాధి గణనీయంగా తగ్గింది; ఆధార్ eKYC తప్పనిసరి కారణంగా దాదాపు 38 లక్షల మంది రిజిస్టర్డ్ కార్మికులు ప్రమాదంలో ఉన్నారు.

లిబ్‌టెక్ ఇండియా తాజా MGNREGA నివేదిక (ఏప్రిల్–సెప్టెంబర్ 2025) ప్రకారం ఆంధ్రప్రదేశ్‌లో ఉపాధి కల్పనలో గణనీయమైన తగ్గుదలను నమోదు చేసింది. అలానే ఆధార్ eKYC తప్పనిసరి చేయడం వలన గణనీయమైన సంఖ్య లో ఉపాధి హామీ కార్మికులు పనిని కోల్పోయే ప్రమాదం ఎదుర్కొంటున్నారు. MGNREGA అమలులో రాష్ట్రం బలమైన ట్రాక్ రికార్డ్ కలిగి ఉన్నప్పటికీ, ఈ సంవత్సరం ఉపాధి హామీ పని దినాలు, అలానే పనిని పొందిన కుటుంబాల సంఖ్య రెండూ తగ్గాయి. ఈ నివేదికను అధికారిక ఉపాధి హామీ డేటా (nrega.nic.in) ఆధారంగా రూపొందించారు.

## కీలక ఫలితాలు

ఉపాధిలో తీవ్ర తగ్గుదల**,** జాతీయ స్థాయి ధోరణి కంటే దారుణంగా ఉంది

- ఆంధ్రప్రదేశ్‌లో పని దినాలు **13.6%**, తగ్గాయి, ఇవి జాతీయ స్థాయిలో **10.4%** తగ్గుదల కంటే ఘోరం.
- ఉపాధి హామీలో కుటుంబాల భాగస్వామ్యం **42.79** లక్షల నుండి **40.74** లక్షలకు తగ్గాయి **(–4.8%)**.

**SC/ST** కార్మికులపై ఎక్కువ ప్రభావం**:**

- షెడ్యూల్డ్ కులాల పని దినాలు **18.7%,** షెడ్యూల్డ్ తెగలకు **17%**, **'**ఇతరులలో**' 11.3%** తగ్గుదల నమోదు .

కుటుంబ ఆదాయం తగ్గింది**:**

- MGNREGA కుటుంబానికి సగటు ఆదాయం **4.8%** తగ్గింది. **(**కేంద్రం నోటిఫై చేసిన వేతనం **300/-** నుండి **307/-** కు పెరిగినప్పటికీ కుటుంబ ఆదాయం **₹2024-25** ఆర్థిక సంవత్సరంలో **₹10,695** నుండి **2025-26** ఆర్థిక సంవత్సరంలో **₹10,178** కు తగ్గింది**)**.
- రాష్ట్రం వ్యాప్తంగా కార్మికులు సమిష్టిగా ఈ సంవత్సరంలో మునుపటి సంవత్సరం కంటే **₹435** కోట్లు తక్కువ ఆదాయం పొందారు.

## ఉపాధి హామీ పని దినాలు జిల్లాల పనితీరు

మూడు జిల్లాలు తప్ప, ఆంధ్రప్రదేశ్‌లోని మిగతా అన్ని జిల్లాల్లో మునుపటి సంవత్సరంతో పోల్చితే ఉపాధిలో పని దినాలు తగ్గాయి.

- ఎన్టీఆర్ జిల్లా **44.7%** తగ్గుదల నమోదు చేసి అత్యంత తీవ్రమైన పతనం చూసింది.
- చిత్తూరు జిల్లాలో **31.3%** తగ్గుదల
- పల్నాడు జిల్లాలో మాత్రం **0.4%** స్వల్ప తగ్గుదలతో ఉపాధి స్థిరంగా ఉంది**.**

అత్యుత్తమ ప్రదర్శన:

- నెల్లూరు **(↑ 4.8%)** మరియు విశాఖపట్నం **(↑ 4.1%)** రాష్ట్రవ్యాప్త ధోరణులకు భిన్నంగా, ఈ రెండు జిల్లాల్లో ఉపాధి హామీ పని దినాలు పెరిగినవి.

## **eKYC** తప్పనిసరి చేయడం వలన లక్షలాది మంది కార్మికులు ఉపాధి హామీకి దూరం కావొచ్చు

ఆధార్ ఆధారిత ఈ-కెవైసి తప్పనిసరి చేయాలనే ప్రస్తుత ఒత్తిడి లక్షలాది మంది MGNREGA కార్మికులను పని పొందకుండా చేసే ప్రమాదం ఉంది. ఆంధ్రప్రదేశ్‌లో, దాదాపు 38 లక్షల మంది రిజిస్టర్డ్ కార్మికులు ఇప్పటికీ ఈ-కెవైసి పూర్తి చేయలేదు, క్రియాశీలంగా పని చేస్తున్న కార్మికులలో కూడా 21 లక్షలకు మంది ఇంకా ekyc పూర్తి చేయలేదు.

ఈ క్రింది కారణాల వల్ల కార్మికులు e-KYC ని పూర్తి చేయలేకపోతున్నారు:

- వలసలు,
- సాంకేతిక వైఫల్యాలు
- గ్రామీణ ప్రాంతాల్లో నెట్‌వర్క్ కనెక్టివిటీ సరిగా లేదు.

లిబ్‌టెక్ ఇండియా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాన్ని ఈ క్రింది విధంగా కోరుతోంది:

- ఈ స్థితిలో ఆధార్ ఆధారిత ఈ**-**కెవైసిని తప్పనిసరి చేయడం ఆపమని రాష్ట్ర ప్రభుత్వం కేంద్రాన్ని కోరాలి**.** "నకిలీ కార్మికులను తొలగించడం" లక్ష్యంగా పెట్టుకున్న ఈ డిజిటల్ ఫిల్టర్లు నిజమైన కార్మికులు తమ చట్టబద్ధమైన పని హక్కును పొందకుండా నిరోధిస్తున్నాయి.
- ఆంధ్రప్రదేశ్‌లో సంప్రదింపులు నిర్వహించండి, కార్మికుల సమూహాలు, పౌర సమాజ సంస్థలు, పరిశోధకులతో రాష్ట్ర ప్రభుత్వం ekyc పై సంప్రదింపులు జరపాలి.

### లిబ్‌టెక్ ఇండియా గురించి

లిబ్‌టెక్ ఇండియా అనేది భారతదేశంలో ప్రజా సేవల పంపిణీని మెరుగుపరచడానికి పనిచేస్తున్న ఇంజనీర్లు, సామాజిక కార్యకర్తలు మరియు సామాజిక శాస్త్రవేత్తల బృందం. ఈ బృందం ఒక దశాబ్దానికి పైగా అనేక రాష్ట్రాలలో పని చేస్తుంది.

- పూర్తి నివేదికను ఇక్కడ చూడండి

📩సంప్రదించండి:contactus@libtech.in | ☎️ +91 92465 22344

🌐 వెబ్‌సైట్: **http://libtech.in**

సోషల్ మీడియా హ్యాండిల్స్:

- ట్విట్టర్: **Twitter@LibTechIndia**
- లింక్డ్ఇన్: **LinkedIn@LibTechIndia**
- ఫేస్బుక్: **Facebook@LibTechIndia**
- ఇన్స్టాగ్రామ్: **Instagram@LibTechIndia**
- వాట్సాప్ ఛానల్: **WhatsApp@LibTechIndia**